25-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్ దాదా" రివైజ్ 04-11-2001 మధువనం

"సత్యవాదులుగా అవ్వండి మరియు సమయం అనుసారంగా దయార్ద్ర హృదయులుగా అయ్యి అనంతమైన వృత్తిని, దృష్టిని మరియు కృతిని తయారుచేసుకునే దృఢ సంకల్పం యొక్క దీపాన్ని వెలిగించండి"

ఈ రోజు ప్రేమసాగరుడైన బాప్ దాదా తమ అతి ప్రియమైన సికీలధే మధురాతి-మధురమైన పిల్లలతో మిలనం జరుపుకునేందుకు వచ్చారు. మీరందరూ కూడా మిలనం జరుపుకునేందుకే వచ్చారు కదా! పరుగు-పరుగున వచ్చారు. మరి బాప్ దాదా కూడా పిల్లలను కలుసుకునేందుకు పరుగు-పరుగున వచ్చారు. మీరందరూ అయితే ఈ లోకము నుండి వచ్చారు, మరియు బాప్ దాదా పరలోకము మరియు సూక్ష్మలోకము నుండి వచ్చారు. మరి అందరికంటే దూరం నుండి ఎవరు వచ్చారు? ఎవరు దూరదేశీయులు? డబుల్ విదేశీయులు దూరదేశీయులా? కాదు. అందరికంటే అత్యంత దూరంగా, దూరదేశీగా ఉన్నదైతే బాబాయే. బాప్ దాదాకు ఈ సారి డబుల్ విదేశీ పిల్లలు మరియు భారతవాసీ పిల్లల యొక్క ఒక విషయం పట్ల చాలా గర్వంగా ఉంది. ఏ విషయంలో గర్వంగా ఉంది? చెప్పండి. విశేషంగా డబుల్ విదేశీ పిల్లల ధైర్యాన్ని చూసి బాప్ దాదాకు గర్వంగా ఉంది, అదేమిటంటే - ఎటువంటి పరిస్థితిలోనైనా కానీ బాబాను కలుసుకునేందుకు చేరుకున్నారు. డ్రామా అయితే ఆటను కూడా చూపించింది కానీ తండ్రి మరియు పిల్లల మిలనాన్ని డ్రామా కూడా ఆపలేకపోయింది. మరి అటువంటి ధైర్యవంతులైన పిల్లలపై బాప్ దాదా విశేషంగా వరదానాల వర్షాన్ని కురిపిస్తున్నారు.

ఇప్పుడు ఈ క్షణంలో ఏ పిల్లలు ఏ వరదానాన్ని కోరుకుంటే, ఆ వరదానం లభిస్తుంది. సహజంగా లభిస్తుంది కానీ ఈ వరదానాన్ని ప్రతి రోజు అమృతవేళలో మరియు కర్మయోగీ స్థితిలో పదే-పదే హృదయపూర్వకంగా స్మృతి చేయాలి. నిరాశపడకండి. వరదానము ప్రాప్తించి ఉంది. స్థూల నయనాల మధ్యలో నిరంతరం బిందువు మెరుస్తుంటుంది కదా! అలా సదా నయనాలలో బిందువైన బాబాను ఇముడ్చుకుని ఉంచుకోండి. అలా ఉంచుకోగలరా లేక కష్టమా? (సహజము) మరి ఏ విధంగానైతే స్థూలమైన బిందువు నిరంతరం ఉంటుందో, అలా నయనాలలో నిరంతరం బిందువైన బాబా ఇమిడి ఉండాలి. ఇముడ్చుకున్నారా? బిందువైన బాబా సరిగ్గా ఫిట్ అయ్యారా? అక్కడి నుండి బయటకైతే రారు కదా? ఒకవేళ నయనాలలో నిరంతరం బిందువైన బాబా ఇమిడి ఉన్నట్లయితే, మరే ఇతరవైపులకూ నయనాలు ఆకర్షించబడవు. శ్రమ నుండి విముక్తులవుతారు. వేరే వైపుకు దృష్టి వెళ్ళనే వెళ్ళదు. పూర్తిగా సురక్షితంగా ఉంటారు. ఏదేమైనా కానీ నయనాలలో సదా బిందువైన బాబా ఇమిడి ఉండాలి. సదా నయనాలలో ఇమిడి ఉన్నట్లయితే హృదయంలో కూడా వారే ఇమిడి ఉంటారు. మరి హృదయంలో మరియు నయనాలలో వారిని ఇముడ్చుకునేందుకు విధి ఏమిటంటే - బాప్ దాదాను, సాహెబును సంతుష్టపరచటము. మరి సాహెబ్ సంతుష్టంగా ఉన్నారా? సాహెబ్ అయిన బాప్ దాదా మిమ్మల్ని చూసి సంతుష్టంగా ఉన్నారని మీరు భావిస్తున్నారా? ఎంత శాతము సంతుష్టంగా ఉన్నారు? (కొందరేమో 99 శాతమని చెప్పారు, మరికొందరు 75 శాతమని చెప్పారు) అభినందనలు. బాప్ దాదాను సంతుష్టపరచడము చాలా సహజము. బాప్ దాదాను సంతుష్టపరిచేందుకు సహజమైన సాధనము - "సత్యమైన హృదయము". సత్యమైన హృదయాన్ని చూసి స్వామి సంతుష్టమవుతారు. ప్రతి కర్మలో సత్యవాదిగా ఉండాలి. సత్యతయే మహానత. ఎవరైతే సత్యమైన హృదయం కలవారిగా ఉంటారో, వారు సదా సంకల్పాలు, మాటలు మరియు కర్మలలో, సంబంధ-సంపర్కాలలో రాజయుక్తంగా (రహస్యయుక్తముగా) ఉంటారు అనగా రహస్యాన్ని అర్థం చేసుకుని చేసేవారిగా, రహస్యాన్ని అర్థం చేసుకుని నడుచుకునేవారిగా ఉంటారు. మరియు మనం ఎంతవరకు రహస్యము తెలిసినవారిగా ఉన్నాము అన్నదానిని పరిశీలించుకునేందుకు గుర్తు - ఒకవేళ ఎవరికైనా రహస్యం తెలిసి ఉంటే, వారు ఎప్పుడూ తమ స్వ స్థితితో అసంతుష్టులవ్వరు అనగా నిరాశపడరు, మరియు సంకల్పాలలో కూడా, వృత్తి ద్వారా కూడా, స్మృతి ద్వారా కూడా, దృష్టి ద్వారా కూడా ఎవ్వరినీ అసంతుష్టం చేయరు, ఎందుకంటే వారు అందరి యొక్క మరియు స్వయము యొక్క సంస్కార-స్వభావాల గురించి తెలిసినవారిగా, రహస్యము తెలిసినవారిగా ఉంటారు. కావున తండ్రిని సంతుష్టపరిచేందుకు విధి - రహస్యము తెలుసుకుని నడుచుకోవటము మరియు రహస్యము తెలిసినవారిగా ఉండటము అనగా స్వయము పట్ల అసంతుష్టత రాకూడదు, అలాగే ఇతరులను అసంతుష్టం చేయకూడదు.

సదా సమయమనుసారంగా మీ మనసు, బుద్ధిని స్వప్నంలో కూడా సదా శుభంగా మరియు శుద్ధంగా ఉంచుకోండి. కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణలో ఏమంటూ ఉంటారంటే - బాప్ దాదా అయితే శక్తులను ఇస్తారు కానీ సమయానికి ఆ శక్తి ఉపయోగపడటం లేదు అని. బాప్ దాదా విశేషంగా పిల్లలందరికీ సహచరుని సంబంధములో విశేషంగా అటువంటి సమయములో ఎక్స్ట్రా సహాయాన్ని అందిస్తారు, ఎందుకని? పిల్లలను సంపన్నంగా చేసి తమతో పాటు తీసుకువెళ్ళడానికి బాబా బాధ్యులు. కనుక బాబా తమ బాధ్యతను విశేషంగా అటువంటి సమయములో నిర్వర్తిస్తారు కానీ అప్పుడప్పుడు పిల్లల మనసు యొక్క క్యాచింగ్ పవర్ యొక్క స్విచ్ ఆఫ్ అయ్యి ఉంటుంది, మరి అటువంటప్పుడు బాబా ఏం చెయ్యాలి? అయినా కానీ బాబా అయితే స్విచ్ ను ఆన్ చేసేందుకు, దానిని తెరిచేందుకు ప్రయత్నిస్తారు కానీ అందుకు సమయం పట్టేస్తుంది, అందుకే మళ్ళీ ఎప్పుడైతే స్విచ్ ఆన్ అవుతుందో, అప్పుడు - అలా చెయ్యకుండా ఉండాల్సింది, కానీ జరిగిపోయింది అని అంటారు. కనుక సదా మీ మనసు యొక్క క్యాచింగ్ పవర్ ను, దానిని మీరు టచింగ్ అని అంటారు, ఆ టచింగ్ లేక క్యాచింగ్ పవర్ యొక్క స్విచ్ ను ఆన్ చేసి పెట్టుకోండి. ఆఫ్ చేసేందుకు మాయ ప్రయత్నిస్తుంది, అది క్షణంలో ఆఫ్ చేసి వెళ్ళిపోతుంది, అందుకే ఏ విధంగానైతే సమయం నాజూకుగా అవుతూ ఉందో, అదే విధంగా ఇప్పుడింకా నాజూకుగా అయ్యేది ఉంది. మీరు భయపడటం లేదు కదా? బాప్ దాదా ఇంతకుముందు కూడా అడిగారు - మీరందరూ సంవత్సరాన్ని ఎందుకు జరుపుకున్నారు? ఏ సంవత్సరాన్ని జరుపుకున్నారు? సంస్కారము ద్వారా విశ్వ పరివర్తన. పక్కానే కదా! జరుపుకున్నారు కదా! లేక మర్చిపోయారా? (జరుపుకుంటున్నాము) మరి ఎప్పుడైతే పిల్లలు విశ్వాన్ని పరివర్తన చెయ్యాలి అన్న పక్కా సంకల్పాన్ని చేసారో, అప్పుడు ప్రకృతి బాబాను అడుగుతుంది - శుభ్రం చేయడానికి నేను ఏర్పాట్లను చేస్తాను కానీ శుభ్రం చేయడానికి ఎవరైతే నిమిత్తులై ఉన్నారో, వారు శుభ్రం చేస్తూ-చేస్తూ ఆలోచనలలో పడతారు - శుభ్రం చెయ్యాలా, వద్దా, త్వరగా చెయ్యాలా, నెమ్మదిగా చెయ్యాలా. మరి నేనేం చెయ్యాలి! అని ప్రకృతి అడుగుతుంది. అప్పుడు బాప్ దాదా ప్రకృతికి ఏమని సమాధానమివ్వాలి? డబుల్ విదేశీయులు చెప్పండి. (కాస్త ఎదురుచూడాలి) ఇది సరైన సమాధానము కాదు. ఒకవేళ డబుల్ విదేశీయులు ఎదురుచూస్తూ ఉంటే, వారికి విమానము దొరకదు. ఇప్పుడైతే విమానము దొరికింది కదా! నిద్రపోతూ- నిద్రపోతూ వచ్చారు కదా విమానములో! హాయిగా వచ్చారు కదా. మొత్తం సభలో ఎవరికైనా రావడానికి కష్టమైందా? చేతులెత్తండి (ఒకరు - మా విమానము ఒకసారి తిరిగి వెళ్ళిపోయింది అని అన్నారు) సమయానికైతే చేరుకుంది కదా. ఇది ధైర్యానికి సంబంధించిన విషయము. ఎవరైతే కొంచెం భయపడ్డారో, వారు ఆగిపోయారు. వెళ్ళాల్సిందే అని మీరు దృఢ సంకల్పము చేసారు, కనుక చేరుకున్నారు. కేవలం ఒక్కరి విమానము తిరిగి వెళ్ళిపోయింది, అంతే కదా. అదేమీ పర్వాలేదు, తర్వాత మంచిగా లభిస్తుంది. ఇప్పుడిక ముమ్ముందు ప్రకృతిని, శుభ్రం చేసేవారిని ఆలోచనలో పెట్టకండి ఎందుకంటే స్థాపన చేసేవారు ఇప్పటికీ అప్పుడప్పుడు ఆలోచనలో పడుతూ ఉంటారు - ఏం చెయ్యాలి, ఇలా చెయ్యాలా, వద్దా, సరిగ్గా అవుతుందా, సరిగ్గా అవ్వదా? అవునా, కాదా అనేది పూర్తిగా స్పష్టం ఉండాలి. ఇది రైట్, ఇది రాంగ్ అన్నది స్పష్టంగా ఉండాలి. కావున ప్రకృతి అయితే మీరు ఈ సంవత్సరాన్ని జరుపుకుంటున్న కారణంగా ఏర్పాట్లు అయితే చేస్తుంది. ఇప్పుడు కూడా చేస్తుంది, కానీ స్థాపనకు నిమిత్తమైన ఆత్మలు - ఇప్పుడు ఏ విషయములోనూ, అది స్వయము గురించి కానీ, ఇతరుల గురించి కానీ ఆలోచించటానికి సమయం వెచ్చించకూడదు. క్షణములో స్పష్టమైన టచింగ్ అందాలి. బిందువు పెట్టడానికి ఎంత సమయం పడుతుంది? (క్షణం) మరి ఎప్పుడైతే ప్రాక్టికల్ జీవితంలో బిందువును పెడతారో, అప్పుడు క్షణం పడుతుందా? ఏ విషయంలోనైనా బిందువు పెట్టడానికి లేక బిందురూప స్థితిలో స్థితులవ్వటానికి క్షణమే పడుతుందా? ఏదైనా విషయం మీ ఎదురుగా వచ్చిందనుకోండి, దానికి బిందువు పెట్టడానికి క్షణమే పడుతుందా? పాండవులకు క్షణమే పడుతుందా? (అప్పుడప్పుడు) పాండవులకు బిందువు పెట్టడానికి సమయం పడుతుందా, వీరైతే క్షణమే పడుతుంది అని చెప్తున్నారే? శక్తులలో శక్తి ఉందా? (పాండవులు నిజం చెప్తున్నారు) అలా కాదు, ఇరువురూ సత్యమైనవారే, ఎందుకంటే వారు పెట్టే బిందువు ఇప్పుడు పడుతూ ఉండవచ్చు, మీ బిందువు ఇప్పుడు పడుతూ ఉండకపోవచ్చు, అందుకే తేడా వచ్చింది. ఇకపోతే అందరూ సత్యమైనవారే. సత్యమైన హృదయం కలవారు. అచ్ఛా.

హాల్ అయితే నిండిపోయింది. (కింద పాండవ్ భవన్ లో కూడా కూర్చున్నారు) కింద అయితే కూర్చున్నారు కానీ బాప్ దాదా ఎదురుగా ఉన్నారు. బాప్ దాదా మధుబన్ కు వచ్చారు అన్న స్మృతిలోనే దేశ-విదేశాలలోని పిల్లలందరూ ఉన్నారు. తమ-తమ దూరదేశీ దృష్టి అనే దుర్భిణి (బైనాక్యులర్స్) ద్వారా చూస్తున్నారు. వారు కూడా ఇప్పుడు బాబా ఎదురుగా వస్తున్నారు, వారు దూరంలో కూర్చుని ఉన్నా కూడా మనసుతో మధుబన్ లో ఉన్నారు. మీ ఈ సాకార వతనంలోని సాధనాలైతే కిందా-మీదా అవ్వవచ్చు కానీ ఈ ఆధ్యాత్మిక దూర దృష్టి, దూరదేశ దృష్టి ఎప్పటికీ పాడవ్వదు.

బాప్ దాదా ఎదురుగా నలువైపులా ఉన్న అన్ని సేవాకేంద్రాలలోని పిల్లలు కనిపిస్తున్నారు. అచ్ఛా.

దీపావళిని జరుపుకున్నారా? సంగమయుగము అంటేనే జరుపుకునే యుగము. అంతర్ముఖులుగా అయ్యి అతీంద్రియ సుఖం యొక్క ఆనందాన్ని అయినా అనుభవించండి, లేదంటే సేవలో మహాదానులుగా అయ్యి ఆత్మలకు మహాదానాన్ని అయినా ఇస్తూ జరుపుకోండి, లేదంటే పరస్పరంలో ఆత్మిక సంభాషణ అయినా చెయ్యండి, డ్యాన్స్ చెయ్యండి, సంబంధ-సంపర్కం ద్వారా పరస్పరంలో విశేషతలను చూసుకోండి, విశేషత యొక్క సువాసనను అయినా తీసుకోండి, సదా జరుపుకోవటమే జరుపుకోవటము. పోగొట్టుకునే సమయం సమాప్తమైపోయింది. ఇది పోగొట్టుకునే యుగమైతే కాదు కదా? ఇప్పుడు ఇది జరుపుకునే మరియు సంపాదించుకునే యుగము, జమ చేసుకునే యుగము. బాప్ దాదా సదా పిల్లలు ప్రతి ఒక్కరి విషయంలో దీనినే చూస్తూ ఉంటారు, జరుపుకుంటున్నారు, ఏదో ఒక రూపంలో జరుపుకోవాల్సిందే ఎందుకంటే సంగమయుగములోనే - పోగొట్టుకోవటము మరియు జరుపుకోవటము, ఈ రెండింటి యొక్క జ్ఞానం ఉంది, అందుకే పోగొట్టుకున్న తర్వాత జరుపుకోవటము, దీనికి మహత్వం ఉంటుంది. ఇప్పుడు పోగొట్టుకోవడానికి బిందువును పెట్టండి. స్టాప్. పోగొట్టుకోకూడదు. ఒక్క సంకల్పాన్ని కూడా పోగొట్టుకోకూడదు. సంపాదించుకునే సమయంలో పోగొట్టుకుంటే, సంపాదించుకునేది ఎప్పుడు? తర్వాత అయితే సమయం దొరకదు. చెక్ చేసుకోండి - ఏయే ఖజానాలైతే ఉన్నాయో, అందులో గొప్ప ఖజానా ఏది? సంకల్పాలు, సమయము, జ్ఞానము యొక్క ఖజానా ప్రాక్టికల్ జీవితంలోకి రావాలి. జ్ఞానాన్ని వినిపించటము మరియు వినటము, ఇది మొదటి స్టేజ్ కానీ జ్ఞానం అనగా నాలెడ్జ్. నాలెడ్జ్ ను ఏమంటారు? నాలెడ్జ్ అనేది లైట్, మైట్ (ప్రకాశము, శక్తి) అని అంటుంటారు కదా! మరి జ్ఞానం లేక నాలెడ్జ్ అంటే అర్థము - సంకల్పాలు, మాటలు, కర్మలలో లైట్ మరియు మైట్ ఉండాలి, అప్పుడే నాలెడ్జ్ ఫుల్ అని అంటారు.

కుమారీలు నాలెడ్జ్ ఫుల్ గా అవ్వనున్నారు కదా? కేవలం కోర్సు చెప్పేవారిగా అవ్వకండి, భాషణ చేసేవారిగా అవ్వకండి. వీటితోపాటు సంకల్పాలు, మాటలు మరియు కర్మలలో జ్ఞానం యొక్క లైట్-మైట్ ఉండాలి. కుమారీలపై బాప్ దాదాకు విశేషమైన ప్రేమ ఉంది. ఎందుకని? తమ జీవితం గురించి నిర్ణయించుకున్నారు. నిర్ణయించుకున్నారా లేక నిర్ణయించుకోవాలా? మంచిగా ఆలోచించారా లేక అక్కడకు వెళ్ళిన తర్వాత ఆలోచిస్తారా? పక్కాగా ఆలోచించారా, అయితే అభినందనలు. చూడండి, ఇంతమంది హ్యాండ్స్ మీకు రెడీగా లభిస్తారు. కుమారీలు ఎవరైతే ట్రైనింగ్ అవుతున్నారో, వారు చేతులెత్తండి. ఎంతమంది ఉన్నారు? (80) ఎవరైతే ఇప్పుడింకా సేవలో లేరో, సెంటర్ ను సంభాళించటం లేదో, వారు చేతులెత్తండి. లెక్కపెట్టండి, సగం మంది ఉన్నారు. అచ్ఛా, ఇంతమంది హ్యాండ్స్ అయితే లభిస్తారు కదా! రైట్ హ్యాండా (కుడి భుజమా) లేక లెఫ్ట్ హ్యాండా (ఎడమ భుజమా)? కుడి భుజాలుగా అవుతారు కదా! మంచిది. కుమారీలు కదా, మరి బాప్ దాదా కుమారీలకు సెంటర్ అనే ఇల్లును కూడా ఇస్తారు, ఎలాగూ వరుడైతే లభించే ఉన్నారు. ఎప్పుడూ ఇల్లు మరియు వరుడు, రెండూ కావాలి. కుమారీలకు వరుడైతే లభించేసారు, ఇప్పుడు ఇల్లు కూడా లభిస్తుంది, సెంటర్ లభిస్తుంది. కుమారులకు కూడా లభిస్తుంది. కుమారులు - మేము వెనుక ఎందుకు ఉండాలి అని భావిస్తారు. మీరు వెనుక లేరు, ముందు ఉన్నారు. కుమారులు లేకుండా సేవ ఎలా జరుగుతుంది. ఏ సెంటర్ లోనైనా చూడండి, ఒకవేళ కష్టపడి పనిచేసే కుమారులు లేకపోతే అక్కయ్యలు ఏమీ చెయ్యలేరు. ఇరువురూ అవసరము, అందుకే పాండవులకు కూడా పేరు ఉంది, అలాగే శక్తులకు కూడా పేరు ఉంది. ఇరువురికీ పేరు ఉంది. అచ్ఛా.

వర్తమాన సమయములో మీలోని ప్రతి ఒక్కరూ, ఆత్మల పట్ల దయార్ద్ర హృదయులుగా మరియు దాతలుగా అయ్యి ఏదో ఒకటి ఇవ్వాల్సిందే, మనసా సేవ ద్వారానైనా ఇవ్వండి, శుభ భావనల ద్వారానైనా ఇవ్వండి, శ్రేష్ఠ సకాష్ ను ఇచ్చే వృత్తి ద్వారానైనా ఇవ్వండి, ఆధ్యాత్మిక శక్తి సంపన్నమైన మాటల ద్వారానైనా ఇవ్వండి, మీ స్నేహ సంపన్నమైన సంబంధ-సంపర్కాల ద్వారానైనా ఇవ్వండి, కానీ ఏ ఆత్మ కూడా వంచితం అవ్వకూడదు. దాతలుగా అవ్వండి, దయార్ద్ర హృదయులుగా అవ్వండి. వారు ఆర్తనాదాలు చేస్తున్నారు. బాబా ముందు తమ-తమ భాషలలో ఆర్తనాదాలు చేస్తున్నారు - శాంతిని ఇవ్వండి, స్నేహాన్ని ఇవ్వండి, హృదయపూర్వకమైన ప్రేమను ఇవ్వండి, సుఖము యొక్క కిరణాలను చూపించండి అని ఆర్తనాదాలు చేస్తున్నారు. మరి బాప్ దాదా ఎలా ఇస్తారు? పిల్లలైన మీ ద్వారానే ఇస్తారు కదా! బాబాకు మీరందరూ కుడి భుజాలు. ఎవరికైనా ఏదైనా ఇవ్వాలంటే చేతుల ద్వారానే ఇస్తారు కదా! మరి మీరందరూ బాబాకు కుడి భుజాలు కదా! పాండవులు కుడి భుజాలేనా? కుడి భుజాలైన మీ స్మృతిచిహ్నము ఉంది. స్మృతిచిహ్నము ఏమిటో తెలుసా? విరాట రూపము యొక్క చిత్రాన్ని చూసారు, మరి అందులో ఎన్ని భుజాలను

చూపిస్తారు? అందులో కుడి భుజాలైన మీ చిత్రమే ఉంది కదా! కుమారీలు, అందులో మీ చిత్రం ఉంది కదా? ఇప్పుడు బాబా కుడి భుజాల ద్వారా ఆత్మలకు సుఖ-శాంతుల దోసిలిని అయితే అందిస్తారు కదా! పాపం వారికి దోసిలి అంత కూడా ఇవ్వకపోతే, వారు ఎంతగా తపిస్తారు! ఇప్పుడు అన్ని హద్దు విషయాల నుండి అతీతం అయిపోండి. హద్దు విషయాలలో, హద్దు సంస్కారాలలో సమయాన్ని పోగొట్టుకోకండి. బాప్ దాదా ఈ రోజు కూడా పిల్లలందరికీ, వారు ఇక్కడ కూర్చుని ఉన్నా, సెంటర్ లో కూర్చుని ఉన్నా, భారత్ లో ఉన్నా, విదేశాలలో ఉన్నా కానీ దయార్ద్ర హృదయ భావనతో సూచనను ఇస్తున్నారు, అదేమిటంటే - బాప్ దాదా పిల్లలు ప్రతి ఒక్కరి యొక్క హద్దు విషయాలను, హద్దు స్వభావ-సంస్కారాలను, అల్లరితనాన్ని లేక చతురతతో కూడిన సంస్కారాలను, నిర్లక్ష్యపు సంస్కారాలను బాప్ దాదా చాలా సమయము నుండి చూస్తున్నారు, కొంతమంది పిల్లలు - అంతా జరిగిపోతుంది, ఎవరు చూస్తారు, ఎవరికి తెలుస్తుంది అని అనుకుంటారు కానీ ఇప్పటి వరకూ బాప్ దాదా దయార్ద్ర హృదయులుగా ఉన్నారు. అందుకే అంతా చూస్తున్నప్పటికీ, వింటున్నప్పటికీ దయ చూపిస్తున్నారు. అయినా బాప్ దాదా ప్రశ్నిస్తున్నారు - ఇలా దయార్ద్ర హృదయులుగా ఉండటం కూడా ఎప్పటి వరకు? ఎప్పటి వరకు? ఇంకా సమయం కావాలా? సమయం కూడా బాబాను అడుగుతుంది - ఇంకా ఎంత వరకు? ప్రకృతి కూడా అడుగుతుంది. మీరు సమాధానమివ్వండి. సమాధానమివ్వండి. ఇప్పుడింకా తండ్రి రూపమే నడుస్తూ ఉంది, శిక్షకునిగా మరియు సద్గురువుగా అయితే ఉండనే ఉన్నారు. కానీ ఇప్పుడు తండ్రి రూపం నడుస్తుంది. క్షమాసాగరుని పాత్ర నడుస్తుంది. కానీ ధర్మరాజు పాత్ర నడిచినట్లయితే? ఏం చేస్తారు? బాప్ దాదా ఏం కోరుకుంటారంటే - ధర్మరాజు పాత్రలో కూడా, వాహ్ పిల్లలూ వాహ్! అన్న శబ్దం చెవులలో మారుమ్రోగాలి. తర్వాత బాబాకు ఫిర్యాదు చెయ్యకండి - బాబా, మీరు చెప్పనే చెప్పలేదు, మేము తయారైపోయేవాళ్ళము కదా అని. అందుకే ఇప్పుడు హద్దుకు సంబంధించిన చిన్న-చిన్న విషయాలలో, స్వభావములో, సంస్కారాలలో సమయాన్ని పోగొట్టుకోకండి. నడుస్తున్నాము, నడుస్తాము అని కాదు, జమ అవుతూ ఉంటుంది. అదంతా రెండు రెట్లు, మూడు రెట్లు, వంద రెట్లు జమ అవుతూ ఉంటుంది. నడుస్తుందిలే అని కాదు. అందుకే మనస్సులో ఈ దృఢ సంకల్పం యొక్క దీపాన్ని వెలిగించండి. వృత్తిని, దృష్టిని, కృతిని హద్దు నుండి అనంతములోకి తయారుచేసుకోవాల్సిందే, అందుకే బాప్ దాదా అంటారు - అలా తయారుచేసుకోవాల్సి ఉంది. ఈ రోజైతే తయారుచేసుకోవాల్సి ఉంది అని అంటారు, కానీ తర్వాత ఏమంటారు? టూ లేట్. సమయాన్ని చూడండి, సేవను చూడండి, సేవ వృద్ధి చెందుతుంది, సమయం ముందుకు పరుగులు తీస్తుంది. కానీ స్వయం హద్దులో ఉన్నారా లేక అనంతంలో ఉన్నారా? హద్దు విషయాల వెనుక మీరు పరుగులు తీయకండి. అప్పుడు అనంతమైన వృత్తి, స్వమానం యొక్క స్థితి మీ వెనుక పరుగు తీస్తాయి.

ఈ సంవత్సరములో ఇప్పటి వరకు ఏదైతే చేసారో, అది చూసి బాప్ దాదా సంతుష్టంగా ఉన్నారు, అభినందనలను కూడా ఇస్తారు. కానీ ఇప్పుడు సేవలో అనుభూతిని చేయించండి, దీపముపై దీపపు పురుగులుగా చెయ్యండి. సహయోగులుగానైనా చేయండి, సహచరులుగానైనా చేయండి, ఎలాగో ఒకలాగ తయారవ్వాలి. అనుభూతి యొక్క ఖజానాను తెరవండి. మంచిది, ఇంతవరకు బాగుంది. కానీ కేవలం చుట్టూ తిరిగి వెళ్ళే దీపపు పురుగులుగా అవ్వకూడదు. అనుభూతి యొక్క కోర్సును చేయించటం ద్వారా పక్కా దీపపు పురుగులుగా అవుతారు. చాలా బాగుంది, స్వర్గంలా ఉంది, ఇదే యథార్థ జ్ఞానము, నాలెడ్జ్ అని ఇంత వరకు అనుభూతి అవుతుంది. ఇంతవరకు సేవా రిజల్టు మంచిగా ఉంది. ఇప్పుడు అనుభూతి స్వరూపులుగా అయ్యి అనుభవం చేయించండి. అనుభవం చేసుకునేవారు అనగా బాబాతో డైరెక్ట్ సంబంధాన్ని పెట్టుకునేవారు. అటువంటి అనుభవీ దీపపు పురుగులను తయారుచెయ్యండి. సహయోగులుగా చేసారు, అందుకు అభినందనలు, ఇంకా తయారుచెయ్యండి. ఇదే ఆ స్థానము, ఇక్కడి నుండే ప్రాప్తి కలుగుతుంది అని ఇంతవరకైతే ఒప్పుకుంటున్నారు కానీ బాబాతో కొద్దిగానైనా సంబంధాన్ని జోడించేలా చేయండి, వారు దీపం వెనుకే పరుగెత్తే విధంగా ఉండాలి. కనుక ఈ సంవత్సరం విశేషంగా బాప్ దాదా సేవలో అనుభూతి చేయించే కోర్సును చేయించాలని కోరుకుంటున్నారు. దీని ద్వారానే సాక్షాత్కారాలు కూడా జరుగుతాయి మరియు సాక్షాత్తు బాబా ప్రత్యక్షమవుతారు. విన్నారా, ఏం చెయ్యాలి? ప్లాన్ దొరికిందా? ఇప్పుడు ఈ సంవత్సరము యొక్క రిజల్టును చూస్తారు. అచ్ఛా.

నలువైపులా ఉన్న అతి ప్రియమైన బాప్ దాదా యొక్క హృదయ సింహాసనాధికారి శ్రేష్ఠ ఆత్మలకు, సదా హద్దు స్వభావ-సంస్కారాలను పరివర్తన చేసుకునే అనంతమైన పరివర్తక ఆత్మలకు, సదా ఒక్క క్షణాన్ని, ఒక్క సంకల్పాన్ని కూడా వ్యర్థంగా పోగొట్టుకోకుండా ఉండేవారికి, జమ చేసుకునే తీవ్ర పురుషార్థీ పిల్లలకు, సదా దయార్ద్ర హృదయులుగా అయ్యి, దాతగా అయ్యి ప్రతి ఆత్మకు, వారు బ్రాహ్మణాత్మ అయినా, దాహంతో ఉన్న ఆత్మలైనా కానీ, ఏదో ఒకదాని యొక్క దోసిలిని ఇచ్చేవారికి, సకాష్ ను ఇచ్చేవారికి, ఇలా విశాల హృదయాన్ని పెట్టుకునే పిల్లలకు బాప్ దాదా

యొక్క చాలా-చాలా-చాలా-చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- ఉల్లాస-ఉత్సాహాలతో విశ్వ కళ్యాణ బాధ్యతను నిర్వర్తించే సోమరితనము మరియు నిర్లక్ష్యము నుండి ముక్త భవ

కొత్తవారైనా కావచ్చు లేక పాతవారైనా కావచ్చు, బ్రాహ్మణులుగా అవ్వటము అనగా విశ్వ కళ్యాణ బాధ్యతను తీసుకోవడము. ఏదైనా బాధ్యత ఉన్నప్పుడు తీవ్ర వేగంతో దానిని పూర్తి చేస్తారు, బాధ్యత లేకపోతే నిర్లక్ష్యంగా ఉంటారు. బాధ్యత అనేది సోమరితనాన్ని మరియు నిర్లక్ష్యాన్ని సమాప్తం చేస్తుంది. ఉల్లాస-ఉత్సాహాలు కలవారు అలసిపోనివారిగా ఉంటారు. వారు తమ ముఖము మరియు నడవడిక ద్వారా ఇతరుల ఉల్లాస-ఉత్సాహాలను కూడా పెంచుతూ ఉంటారు.

స్లోగన్:- సమయం అనుసారంగా శక్తులను ఉపయోగించటము అనగా జ్ఞానీ-యోగీ ఆత్మగా అవ్వటము.

సూచన:- ఈ రోజు మనందరి ప్రాణప్రియులైన ప్రకాశమణి దాదీ గారి పుణ్య స్మృతి దివసము. ఏ విధంగా దాదీ గారు ప్రతి కర్మలో సత్యవాదిగా అయ్యి, సత్యమైన హృదయంతో, సత్యమైన సాహెబును సంతుష్టపరచి, హృదయ సింహాసనాధికారిగా అయ్యారో, అదే విధంగా మనం కూడా దాదీ సమానంగా అవ్వాలి, ఇదే వారికి స్నేహభరితమైన శ్రద్ధాంజలి.